


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం 14-12-2025


జగిత్యాల అభివృద్ధి ప్రజల

## కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి : జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా.1978, 88 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉంది.రాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు.రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు కృషి చేశా.రాష్ట్రంలో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది.

మిగతా 7లో...



ఎన్నికల కోడ్ ఉన్నా యధేచ్ఛగా

# బెల్ట్ షాపుల.. నిర్వహణ

జమ్మికుంట, డిసెంబరు13( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్న హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వైన్స్ షాపుల నుండి గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న ఉన్నత అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయికారంగా వైన్స్ యాజమాన్యానికి, బెల్ట్ షాప్స్ నిర్వాకులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు..

మిగతా 8లో...

- బహిరంగంగానే మద్యం తరలింపు.. ఏరులై పారుతున్న మద్యం
- కల్తీ మద్యం తయారీ కేంద్రల పై నిఘా కరువు
- నిద్ర మత్తులో ఆబ్కారీ అధికారులు





## హోరెత్తుతున్న ప్రచారం

బుగ్గారం మండలంలో

ఉత్కంఠ భరిత ఎన్నికల సమరం

గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల

విస్తృత ప్రయత్నాలు

9లో..

# ఎల్లారెడ్డిపేట మండలంలో అతి చిన్న గ్రామపంచాయతీ "గుంటుపల్లి చెరువు తండా'

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గుంటపల్లి చెరువు తండా గ్రామపంచాయతీ మండలంలో అతి చిన్న గ్రామ పంచాయతీగా నమోదయింది ఇక్కడ కేవలం 138 ఓటు మాత్రమే నమోదయింది ఇంతకు పూర్వం అల్మాస్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది ఊరుకు తండాకు నాలుగు కిలోమీటర్ల దూరం ఉండడంతో తండావాసులు తీవ్ర ఇబ్బంది పడ్డారు గత ప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీ లను ఏర్పాటు చేయడంతో గుంటపల్లి చెరువు తండా ప్రత్యేక గ్రామపంచాయతీగా అతి తక్కువ ఓటర్లతో మొదటిసారి ఏకగ్రీవంగా ఎన్నికైనది రెండోసారి ఈసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# ఎల్లారెడ్డిపేట సర్పంచ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మద్దతుగా ఇంటింటా ప్రచారం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏర్పుల శ్రీనివాస్ మద్దతుగా శనివారం రోజు వాడ వాడలా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి నేవూరి రవీందర్ రెడ్డి, నంది కిషోర్, గంటా తిరుపతి గౌడ్, మిరియాల చెందు, పెద్దల నాయకులు అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను వారు ఓటర్లకు గుర్తు చేశారు.



# రెండవ విడత పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 13( ప్రజాజ్యోతి):** రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలాసత్పతిఎన్నికలసిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.



# అలోఃర్స్ లో ఘనంగా పేరెంట్స్ క్రీడోత్సవ్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13( ప్రజాజ్యోతి):** స్థానిక కొత్తపల్లిలోని అలోఃర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పేరెంట్స్ క్రీడోత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అలోఃర్స్ విద్యా సంస్థల అధినేతడా.వి.నరేందర్రెడ్డిహాజరై వారు మాట్లాడారు.సమాజంలో తల్లిదండ్రుల పాత్ర చాలా అమూల్యమైనదని మరియు వారు చేసే క ృషి సమాజాభివ ృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పిల్లల్లో నైతిక విలువలను అలవర్చడంతో పాటు వాటిని నిర్వర్తించే విధానాలను సైతం వారికి తెలియపరుస్తారని పేర్కొన్నారు. క్రమశిక్షణతో పాటు ఇతర గుణాలను సమాజంలో నేర్చుకుంటారని అవన్నీ కూడా తల్లిదండ్రుల నుంచి నేర్చుకుంటారని అన్నారు. పేరెంట్స్ క్రీడోత్సవ్ పేరుతో పలు పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన పోటీల ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది వేడుకలలో భాగంగా తల్లిదండ్రులకు ఖో-ఖో, చెస్,



క్యారమ్స్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, తదితరల పోటీలను నిర్వహించారు.అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులుకు ఘన సన్మానం

## - ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సర్పంచ్ దంపతులు



**రామడుగు,డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామ నూతన సర్పంచ్ దంపతులైన ఎడవల్లి వనజ- నరేందర్ రెడ్డి దంపతులు భారీ మెజారిటీతో గెలుపొందినందున శనివారం గ్రామ బేడ బుడగ జంగం (ఎస్సీ) కులస్తులు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున సర్పంచ్ దంపతులకు సన్మానం చేశారు.ఈ సందరరేగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ మాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే వార్డు సభ్యులు అయిన కళ్లెం సాయి,తూర్పటి అనిల్ లకు సన్మానం చేశారు.సర్పంచ్ దంపతులు కాలనీలో ఎటువంటి సమస్యలైనా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల నాయకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం పట్టివేత కేసు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి గొల్లపల్లి మార్గమధ్యంలో ఆటోలో తీసుక వెళ్తున్న4 మద్యం కాటన్ లను ఎఫ్ ఎస్ టి టీ సభ్యులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు సీజ్ చేసినట్టు ఎఫ్ ఎస్ టి మెంబర్ డిప్యూటీ తాసిల్దార్ మురలీక ృష? మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ అశోక్ తదితరులు ఉన్నారు. వారి సందరరేగా మాట్లాడుతూ ఒక వ్యక్తి 4 సీసాల కంటే ఎక్కువ ఉండరాదని అంతకంటే ఎక్కువ మద్యం ఉంటే సీజ్ చేస్తామని వారు హెచ్చరించారు.

# వేములవాడ ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**వేములవాడ, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** వేములవాడ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.రాబోయే రోజుల్లో సమ్మక్క సారక్క అమ్మవార్ల జాతరకు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, ఆలయ ప్రాంగణం శు భ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు.భక్తులు సౌకర్యంగా, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.



## జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న కరీంనగర్ లోని భగవతి పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును, కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న చల్మెడ

**వేములవాడ, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** వేములవాడ పట్టణంలోని



6వవార్డులో ఉన్న అయ్యప్ప ఆలయంలో శనివారం పడిపూజ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ చైర్మన్ కొండ దేవయ్య ఘనంగా స్వాగతం పలికారు. వారి వెంట జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, సీనియర్ నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనకయ్య, కొండ నరసయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, సుంకపాక రాజు, రాకేష్, కూన సతీష్, వినీత్, సాయిపటేల్, తదితరులు ఉన్నారు .

## మాల మహానాడు నాయకుల పరామర్శ



**చొప్పదండి, డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ మ్యాకల శ్రీనివాస్ తల్లి మ్యాకల లచ్చవ్వఇటీవల మరణించగా చొప్పదండి పట్టణ అధ్యక్షుడు,నియోజక ఇంచార్జి పట్టణాయకులు కలిసి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ను కలిసి పరామర్శించారు. చొప్పదండి పట్టణ అధ్యక్షుడు సంభోజి సునీల్,ఉపాధ్యక్షుడు కుమార్,కనమల్ల చందు, యువ నాయకుడు కడారి అభిషేక్,కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మార్కెట్ యార్డ్‌లో పత్తి క్రయవిక్రయాలకు బంద్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 13:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అడ్తిదారు, శ్రీ కనకదుర్గ కాటన్ కమిషన్ ఏజెంట్ యజమాని బుద్దె చంద్రమౌళి గ పరమపదించిన నేపథ్యంలో సంతాప సూచకంగా మార్కెట్ యార్డ్ కార్యకలాపాలకు బంద్ ప్రకటించారు. అడ్తిదారుల అభ్యర్ధన మేరకు సోమవారం (డిసెంబర్ 15, 2025) రోజున పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తి క్రయవిక్రయాలను పూర్తిగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించాలని మార్కెట్ కమిటీ సూచించింది. మంగళవారం (డిసెంబర్ 16, 2025) నుంచి మార్కెట్ యార్డ్ పునఃప్రారంభం అవుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో వెల్లడించారు.

# సుడా బిల్డింగ్,ఐడిఎస్ఎంటి పనులు పరిశీలించిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13( ప్రజాజ్యోతి):** సుడా కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శనివారం పరిశీలించారు.సంక్రాంతి వరకు ఐడీఎస్ఎంటి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.సుడా కమర్షియల్ బిల్డింగ్ పనులు ఇంకా వేగవంతం చేసి మార్చి వరకు మొదటి దశ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.డిఈఈ రాజేంద్ర ప్రసాద్,కాంట్రాక్టర్లు ఉమేందర్ రావు,చిందం శ్రీనివాస్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పెగ్గర్ల సర్పంచ్ కుంటల లక్ష్మి-నరేష్

**కథలాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లపల్లి అంజయ్య**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, డిసెంబర్, 13: ప్రజాజ్యోతి:** కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామానికి నూతంగా ఎన్నికైన సర్పంచ్ కుంటల లక్ష్మీ-నరేష్ ,కథలాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెల్లపల్లి అంజయ్య, వార్డు సభ్యులు రమేష్ లు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.ఈ సందరరేగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతనపాలకవర్గానికిశుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామాల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

**అభివృద్ధి--సంక్షేమమే ప్రధాన ఎజెండా**




**వీణవంక, డిసెంబర్ 13, ( ప్రజాజ్యోతి ):** గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అభివ ృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్త ృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది.శనివారం వీణవంక మండల పరిధిలోని బేతిగల్, కనపర్తి, వలాపూర్, నర్సింగపూర్ చల్లూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందరరేగా గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో, మంగళహారతులతో, బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివ ృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గ్రామాల అభివ ృద్ధికి నిధులు వరదలా వస్తాయని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప అభివ ృద్ధి చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి ఉన్న సమయంలో నర్సింగపూర్%--%వీణవంక రోడ్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఇది చూసినప్పుడే పని చేసే వారు ఎవరో, మాయమాటలు చెప్పే వారు ఎవరో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఓడినా గెలిచినా ప్రజల పక్షానే ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ మ్యాథ్స్--అబాకస్ పోటీల్లో కృష?వేణి విద్యార్థుల ప్రతిభ

**రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన వేదిక్ మ్యాథ్స్, అబాకస్ జిల్లాస్థాయి పోటీల్లో క ృష?వేణి పాఠశాల విద్యార్థులు అదుతే ప్రతిభ కనబర్చి పలు బహుమతులు దక్కించుకున్నారు. వేదిక్ మ్యాథ్స్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని సాగర్ల రమ్య ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో తన ప్రతిభను చాటుకోగా, అబాకస్ విభాగంలో 5వ తరగతి విద్యార్థిని బిరుక శ్రీవాణి ప్రథమ స్థానం సాధించింది. అలాగే 4వ తరగతి విద్యార్థిని శాన్వి శ్రీ ద్వితీయ స్థానంలో నిలిచింది. కాన్సోలేషన్




విభాగంలో రియా అర్చా, సాయి వర్షిణి, రిషి, రంజిత్ కుమార్, తేజ శ్రీ, లోహిత బహుమతులు పొందారు. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు, వారి విజయానికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు అభినందనీయులని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# హత్యాయత్నం కేసులో నాలుగురిపై కేసు నమోదు,ఒకరి అరెస్ట్,రిమాండ్ కి తరలింపు

**వివారాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

**నిందితుని వివరాలు.1.గోపు మధు,నాగయ్యపల్లి**



**వేములవాడ డిసెంబర్,13 : ప్రజాజ్యోతి:** నాగయ్యపల్లి గ్రామ సర్పంచ్ పదవికి జరిగిన ఎలక్షన్ లో చింతపంటి మల్లేశం సర్పంచ్ గా గెలవగా సమీప అభ్యర్థి గోపు మధు మరియు అతని భార్య గోపు మాలతి కూడా వార్డ్ మెంబర్గా ఓడిపోగా ఇట్టి ఓటమికి నాగయ్యపల్లి గ్రామానికి చెందిన రొండి రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ అనే వ్యక్తి కారణమని కక్ష పెంచుకుని అతని ఎలాగైనా అంతమొందించాలని తన గ్రామ అనుచరులైన గుంటి శివ, గుంటి నగేష్ అనే వారి సహాయంతో ఈరోజు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రొండి రాజు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి తన కారులో వేములవాడకు తన గ్రామం నుండి వెళ్తుండగా మార్గమధ్యంలో గుంటి శివ, గుంటి నగేష్ అనే వారు కారును అడ్డగించి రొండి రాజు చంపడానికి ప్రయత్నించినారు.ఇట్టి ఘటనలో రొండి రాజు తలకు తీవ్ర గాయాలు కాగా రొండి రాజు యొక్క ఫిర్యాదు చేయగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు గోపు మధు, గోపు మాలతి, గుంటి శివ,గుంటి నగేష్ లపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఈరోజు గోపు మదును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనదని ఎస్పీ గారు తెలిపారు.డిఎస్పీ ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందుతులను త్వరలో పట్టుకోవడం జరుగు తుందని ఎస్పీ గారు తెలిపారు.

# జీఎం సుధాకర్ రావుకు ముందస్తు పదవీ విరమణ పాత్రికేయుల శుభాకాంక్షలు




**రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ%--%3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న సందర్భంగా రామగిరి సెంటినరీ కాలనీకి చెందిన పాత్రికేయులు ముందస్తుగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ అభివ ృద్ధితో పాటు గనుల పరిసర ప్రాంతాలు, ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అభినందనలు తెలిపారు. కార్మిక సంక్షేమం, గ్రామీణ అభివ ృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో నరేంద్ర సుధాకర్ రావు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పీవీ రావు, వాసుదేవరావు, బుర్ర తిరుపతి గౌడ్, నల్లూరి లింగయ్య, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, జ్యోతుల ప్రవీణ్, సూత్రం శ్రీధర్, చింతం కిరణ్, మల్యాల రమేష్, ఈనాడు క ృష?, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల రూపంలో మానవత్వాన్ని చాటిన చింతల్ టాన

## ప్రజానీకం మరణించిన వ్యక్తి ని గెలిపించి ఘన నివాళి అర్పించిన వైనం



**వేములవాడ డిసెంబర్,13: ప్రజాజ్యోతి:** గుండెపోటుతో మ ృతి చెందిన అభ్యర్థి సర్పంచిగా గెలుపు.చెర్ల మురళి ఈనెల 5వ తేదీన గుండెపోటుతో మ ృతి చెందారు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగగా ఆ రోజే ఎన్నికల ఫలితం రాగ మరణించిన మురళి గెలుపొందారు, చెర్ల మురళి తన సమీప ప్రత్యర్థి పై 370 ఓట్లతో%ద్ర% గెలుపొందారుమొత్తం 1717 ఓట్లు పోలవ్వగా, చెర్ల మురళి 739, సురువు వెంకటి 369, కోలాపురి రాజమల్లు 333 ఓట్ల వచ్చాయి.బ్రతకిఉన్నానోకి విలువ ఇవ్వని ఈరోజుల్లో ఒక వ్యక్తి చనిపోయాడు ఓట్ వ ృథా అవుతుంది అని తెల్సి కూడా ఓటు వేసి అయన మీద ఉన్న అభిమానం చాటుకొన్న ప్రజలు వారిని అందరూ సామాజిక మధ్యమలలో ఆ గ్రామప్రజలు ను అభినందనలు తెలుపున్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**మేనిఫెస్టో విడుదల చేసిన విలాసాగర్ సర్పంచ్ అభ్యర్థి శ్రీధర్**



**జమ్మికుంట, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ఒక అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టు కుంటానని గ్రామ సంక్షేమం కోసం మేనిఫెస్టో విడుదల చేస్తున్నానని విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గరిగంటి శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్పందిస్తూ బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని పార్టీలకు అతీతంగా సేవ చేస్తానని శ్రీధర్ తెలిపారు. ఈటెల రాజేందర్ సహకారంతో నిధులు తీసుకుని వచ్చి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నన్ను సర్పంచిగా గెలిపించిన వెంటనే, గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని అంతేకాకుండా పేదింటి వారు చనిపోతే దహన సంస్కారాలకు 5000 రూపాయల ఆర్థిక సాయం చేస్తానని నిరుపేద కుటుంబంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని శ్రీధర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా పీటల రాజేందర్ సహకారంతో ఉచిత అంబులెన్స్ సదుపాయం ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విద్య పట్ల పర్యవేక్షణ చేస్తానని పేదింటి పిల్లల చదువుకు హార్దిక సహాయం అందిస్తూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు క ృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. విలాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం క ృషి చేస్తానని శివాలయం నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ప్రజలు ఒక్కసారి ఓటు వేసే ముందు ఆలోచించి నిర?యం తీసుకోవాలని గ్రామస్తులను వేడుకున్నారు.

# పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి

**-బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రాజేందర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్13(ప్రజాజ్యోతి):** తెలంగాణలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల కోసం ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ తెలంగాణాకు చెందిన ఎంపిల ఇంటి ఎదుట శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగరుషి అరుణ్ కుమార్, జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం, తాళ్ళ మనోజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని రెండేళ్లుగా నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. తమ ఉద్యమం ఆరంభం మాత్రమేనని జనవరి 10న పెద్ద ఎత్తున ఎంపిల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.

# సామాజిక సేవలో మార్షల్ దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్






**ఎల్లిపిసి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 13:** తెలంగాణకు చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ సామాజిక కార్యకర్త మార్షల్ దుర్గం నగేష్ (నాగేశ్వరరావు)కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన విశిష్ట క ృషికి గాను అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శనివారం యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్ సందర్భంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డా. పి. మాన్యువెల్ చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం రంగాల్లో గత రెండు దశాబ్దాలుగా దుర్గం నగేష్ చేస్తున్న సేవలను యూనివర్సిటీ ప్రతినిధులు ప్రశంసించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మాత్రమే కాకుండా సమాజ మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపని అన్నారు. తనకు సహకరించిన యూనివర్సిటీ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, సమతా ఫౌండేషన్ సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను అభినందించారు.

## గంగారం గ్రామ సర్పంచిగా గెలిచిన అంగన్వాడి ని టీచర్ రేకుల జ్యోతి రఘు

కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం గ్రామ సర్పంచిగా. తమ అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. తమ ఆశయాన్ని గుర్తించి ఓట్లు వేసి భారీ మెజార్టీతో సర్పంచిగాగెలిపించిన గంగారం . ఊసన్న పల్లె గ్రామాల ప్రజలకు. నాయకులకు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన వంతుగా. ఎల్లవేళల్లో. సహాయ సహకారాలు. అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని. కోరారు.



## పల్లె దవాఖానలో ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**రోగులతో మాట్లాడి.. వైద్య సేవలపై ఆరా**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్-13 (ప్రజాజ్యోతి ): . ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది, వ్యాక్సిన్లు, మందుల స్టోర్ రూంలో పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీ చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ముస్తాబాద్ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ, ఎంపీఓ,సహాయవ్యయపరిశీలకులతో సమావేశమయ్యారు.కార్యక్రమంలో ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిగా. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ .జిన్నా ఘనవిజయం

కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి సర్పంచిగా ఘన విజయం సాధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలు నాయకులు వీరందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడుతూ అన్నారు నన్ను నమ్మి ఓట్లేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## 19న రామగుండం మెగా కోల్ మైన్‌కు

# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

- 10,685 ఎకరాల విస్తీర?ంలో ఏర్పాటు కానున్న రామగుండం మెగా కోల్ మైన్
- రామగుండం కోల్ మైన్ గా రూపాంతరం చెందనున్నా ఐదు గనులు
- ప్రాజెక్ట్ వ్యయం రూ.2,194.05 కోట్లు - జీవితకాలం 41 సంవత్సరాలు
- 2,700 మంది భూ నిర్వాసితులు- ఆర్%డ%ఆర్ కోసం రూ.623.68 కోట్లకు ప్రతిపాదనలు !
- మంథని జేఎన్‌టీయూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో కార్యక్రమం
- పరిసర గ్రామాల ప్రజలు హాజరవ్వాలని విజ్ఞప్తి - ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు వెల్లడి



**రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** రామగుండం కోల్ మైన్ ఏర్పాటు కొరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న మంథని జేఎన్‌టీయూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు తెలిపారు. శనివారం సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్జీ-3 ఏరియా లోని బొగ్గు గనులను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు రామగుండం బొగ్గు గనుల ప్రాంతాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.- **ఐదు గనుల సమ్మేళనంతో రామగుండం కోల్ మైన్ :** రామగుండం ఓపెన్ కాస్ట్%--%1 విస్తీర?ం ప్రాజెక్టు (ఫేస్%--%2), రామగుండం ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు, అడ్రియాల సాఫ్ట్ అండర్ గ్రౌండ్ విస్తరణ ప్రాజెక్టు, వకీల్‌పల్లి గని, మూసివేయబడిన గోదావరిఖని-10 ఇంక్లైన్‌ను సమ్మేళనం చేస్తూ 10,685 ఎకరాల విస్తీర?ంలో రామగుండం మెగా కోల్ మైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఏటా 2.10 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.- **ఉపాధి, ఆర్థికాభివృద్ధికి భారీ అవకాశాలు :**సుమారు రూ.2,194.05 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టుకు 41 సంవత్సరాల జీవితకాలం ఉందని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే ఓబీ వెలికితీత కంపెనీల ద్వారా 10 నుంచి 12 వేల మంది వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. దీని ద్వారా పరిసర గ్రామాలు, పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు.- **పునరావాసం, విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా :**ఈ ప్రాజెక్టు కింద లద్నాపూర్ గ్రామం పూర్తిగా పునరావాసం చేయబడగా, అక్కేపల్లి, రచ్చపల్లి గ్రామాలు పాక్షికంగా పునరావాసం చేయబడ్డాయని తెలిపారు. రాజాపూర్, బుధవారం పేట గ్రామాలు పునరావాసానికి ప్రతిపాదించబడగా మొత్తం 4,816 మంది భూనిర్వాసితులుగా గుర్తించామని, ఇప్పటివరకు 2116 మందికి పునరావాసం కల్పించామని, ఇంకా సుమారు 2,700 మందికి చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం రూ.623.68 కోట్లు ఆర్ %డ% ఆర్ కోసం ప్రతిపాదించినట్లు చెప్పారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ఎన్‌టీపీసీ, టీజీ జెన్కో, ఏపీ జెన్కో, కేపీసీఎల్, మహాజెన్‌కో వంటి విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా సాధ్యమవుతుందని, రాష్ట్ర సామాజిక-ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా నిలుస్తుందని జీఎం సుధాకర్ రావు స్పష్టం చేశారు.- **ఏడు గ్రామాల ప్రజల పాల్గొనాలని విజ్ఞప్తి :**ప్రజలు అపోహలు నమ్మకుండా రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్, బుధవారం పేట గ్రామాలతో పాటు కమాన్‌పూర్ మండలంలోని ముల్కలపల్లి, జూలపల్లి గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని జీఎం కోరారు. ప్రజల సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడమే ఈ సమావేశ లక్ష్యమని తెలిపారు.

## రామగిరి రోప్‌వే ప్రతిపాదిత స్థల పరిశీలించిన ఫారెస్ట్ సీసీఎఫ్ డా. సి.సువర

**- ఎంపీ వంశీకృష? కృషితో రామగిరి ఖిల్లా అభివృద్ధికి నూతన దిశ**

**- రోప్‌వే ప్రాజెక్టుకు రూ.5 కోట్ల నిధులు మంజూరు**



**రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి ఎంపీ వంశీకృష? నిరంతర కృషి ఫలితంగా చారిత్రక రామగిరి ఖిల్లా పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది. ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఆయన చేసిన ప్రయత్నాలకు ఫలితంగా రోప్‌వే ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసింది. నిధులు మంజూరైన నేపథ్యంలో శనివారం ప్రతిపాదిత రోప్‌వే స్థలాన్ని ఫారెస్ట్ శాఖ సీసీఎఫ్ డా. సి. సువర?ి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ అంశాలు, పర్యాటకుల భద్రతకు అవసరమైన ప్రమాణాలపై అధ్యయనం చేశారు. రామగిరి ఖిల్లాకు విశేషమైన చారిత్రక ప్రాధాన్యం ఉండటంతో పాటు సహజసిద్ధమైన ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. రోప్‌వే ప్రాజెక్టు అమలులోకి వస్తే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి బలమైన దోహదం చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. రామగిరి ఖిల్లాను రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఎంపీ వంశీకృష?ి పర్యాటక, అటవీ శాఖలతో సమన్వయం చేస్తూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్ళడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన పనులు ప్రారంభించి రోప్‌వేను అందుబాటులోకి తేవాలని వారు కోరుతున్నారు.



# నాగిరెడ్డిపూర్ ఉప సర్పంచ్ గా గెలిచిన పంజాల క్రీష్మ ను సత్కరించిన

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**గంగాధర డిసెంబర్ 13:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం నాగిరెడ్డి పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరిగింది. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఫలితాలు వెలువడ్డాయి. సర్పంచ్ గా గునుకొండ యశోద గెలుపొందరు. గ్రామంలోని 10వ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన పంజాల క్రీష్మ , పంజాల ప్రశాంత్ గౌడ్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు .క్రిష్మ ఎన్నిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందరరేగా కరీంనగర్ లో శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాల క్రీష్మ ను అభినందించి, శాలువాతో సత్కరించారు.

# ఆర్జీ-3 ఏరియాలో అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ పర్యటన




**రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ-3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ సి. సువర?, ఐఎఫ్ఎస్ శనివారం పర్యటించారు. ఈ సందరరేగా రామగిరి అతిథి గ ృహంలో ఆమెకు రామగుండం%--%3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు పుష్పగుఛరే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఓసీపీ%--%2 ఉపరితల గనిని సందర్శించిన సువర?, వ్యూ పాయింట్ నుంచి క్వారీ పనితీరును పరిశీలించారు. గనుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందరరేగా మొక్క నాటి పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ అభివ ృద్ధికి అవసరమైన అటవీ శాఖ భూముల విషయంలో సహకారం అందించాలని ఏరియా జీఎం కోరగా, అందుకు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఎస్టేట్స్ అధికారి ఐలయ్యతో పాటు సింగరేణి, అటవీ శాఖల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధి ప్రజల కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది

## -ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా.1978, 88 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉంది.రాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు.రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు క ృషి చేశా.రాష్టంలో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది. నాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు బోధన సిబ్బంది నీ విద్యార్థుల మేలు కోసం కల్పించాను.మెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర?ంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి.కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం.2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ.14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి.నిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి.కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది.అభివ ృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు.మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి.230 పడకల నూతన హాస్పిటల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం.కోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి.రోగులకు వసతులు కల్పించాలి.కోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు.కల్వకుంట్ల సంజయ్ తో కాకపోతే నా దగ్గరకు రా ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి తో, ప్రభుత్వంతో మాట్లాడి అభివ ృద్ధి కి నిధులు ఇప్పిస్తా. కోరుట్ల పేషెంట్లు జగిత్యాల ఆస్పత్రులకు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖాన ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు.రోల్లవాగు కు గేట్లు పెట్టాలంటే 52 వేల చెట్లు నాటాలి.కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా రావాల్సి ఉంది.ఇప్పుడు గేట్లు బిగిస్తే అడవి మునిగిపోతుంది.రాజకీయాలు పక్కన పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్న.పేద ప్రజలకు సంక్షేమ అభివ ృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నా.మాజీ జెడ్పీ చైర్మన్ జిల్లా పరిషత్ నిధులతో జగిత్యాల మండలంలో ఎన్ని అభివ ృద్ధి పనులు చేశారో చెప్పాలి,సొంత గ్రామంలో ఎన్ని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగింది చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో అత్యదిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి అలాగే జగిత్యాల అభివ ృద్ధి ప్రజల కళ్లకు కట్టినట్లుగా కనబడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ చైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కోరే గంగమల్లు కూతురు రాజేష్ క్యాదసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటకు ఒయాసిస్ జననీ యాత్ర

## పిల్లలు లేని వారికి వరప్రదాయని జననీయాత్ర



**జమ్మికుంట, డిసెంబరు13( ప్రజాజ్యోతి ):** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు పిల్లలు లేకుండా అనుభవిస్తున్న మానసిక వేదనకు తెరదించేలా సంతాన సాఫల్యం అందించడమే ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యమని రీజినల్ మెడికల్ హెడ్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జననీ యాత్ర ఫర్టిలిటీ శిబిరాన్ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి ప్రారంభించారు. ఫర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపితం చేస్తున్న ఒయాసిస్ ఫర్టిలిటీ ప్రయత్నాలను ఆయన అభినందించారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు ఆలస్య వివాహాలు శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో దంపతులను ఫర్టిలిటీ సమస్యలు ఏర్పడి పిల్లలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వయాసిస్ జననీ యాత్ర బస్సు యాత్ర ద్వారా దంపతులకు ఉచిత పార్టీ కన్సల్టేషన్, ఉచిత ఏ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష ఉచిత హిమగ్లోబిన్ పరీక్షలు అందజేస్తూ సాక్షాదారిత ఫెర్టిలిటీ సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళుతూ సరైన వైద్య మార్గదర్శకం అందించుతూ దంపతుల భవిష్యత్తుకు సంతాన సాఫల్యం దారి చూపుతుంది. ఈ సందరరేగా ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఫర్టిలిటీపై అవగాహన లేకపోవడం వల్ల తమకు పిల్లలు పుట్టరు అనే భావన అలాగే ఉండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఒయాసిస్ జననీ యాత్ర బస్ సర్వీస్ ద్వారా సేవలను అందించుతూ సరైన మార్గదర్శకం చూపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. 2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫర్టిలిటీ దేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో రీప్రొడక్టివ్ హెల్త్ కేర్ సంస్థగా నిలుస్తుంది అన్నారు. శాస్త్రీయ నైపుణ్యం నైతిక వైద్య విధానాలు అత్యున్నత ఐవిఎఫ్ లతో ఇప్పటివరకు దాదాపు లక్ష 15 వేల మంది కుటుంబాలకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసంలో పిల్లలు లేని దంపతులు వైద్య పరీక్షల నిమిత్తం తమ వద్దకు వచ్చినట్లయితే తక్కువ వ్యయంకు పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండలోని అంబేద్కర్ చౌక వద్ద ఉన్న తమ ఆసుపత్రికి వచ్చినట్లయితే విస్త ృత సేవలు అందించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమ్మికుంట అధ్యక్షుడు తిరుపతిని శాలువతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ అండ్ కో ఫౌండర్ డాక్టర్ దుర్గాజీ రావు, ఒయాసిస్ సీఈవో పుష్కరాజ్ శెనయి, రీజనల్ ఇంచార్జ్ రాకేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమ్మికుంట అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



**కొనరావుపేట: డిసెంబర్.13(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కనగర్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోయువకునికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ శివారులోని బావుపేట గ్రామానికి చెందిన జెరిపోతుల రమేశ్ (29) అనే వ్యక్తి మండలంలోని నిమ్మపెల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా కనగర్తి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడ్డాడు. ఈ ప్రమాదంలో రమేశ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే 108 అంబులెన్స్లో ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ కు తరలించారు.

# జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి


**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం ఇందిరా భవన్ లో టిపిసిసి సేవాదళ్ సెక్రెటరీ బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆన్లైన్ మెంబర్షిప్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య లు ప్రారంభించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ ఆర్గనైజేషన్ చాలా కీలకమైనదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పార్టీ కార్యక్రమాలను క్రింది స్థాయి వరకు తీసుకెళ్లేది కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలేనని సేవాదళ్ సభ్యత్వం లో కార్యకర్తలు ముందుండాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను పేద ప్రజలకు అందే విధంగా సేవా సేవాదళ్ కార్యకర్తలు కష్టపడాలని వారు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్,నాయకులుదేవనపల్లిరాజేందర్,నాగభూషణం,మహేందర్,వినయ్ రాకేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్రాణదాతలుగా మారిన సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు

**కోరుట్ల,డిసెంబర్ 13 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణానికి చెందిన ఓ రోగికి అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా. రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో రోగి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అమేర్ ఖాన్ ను సంప్రదించారు. విషయం తెలిసిన వెంటనే అమేర్ ఖాన్ స్పందిస్తూ తమ సొసైటీ సభ్యుడు జునేత్ కు సమాచారం అందించారు.సమాచారం అందగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా జునేత్ వెంటనే స్పందించి అమేర్ ఖాన్తో కలిసి రక్త నిధి కేంద్రానికి చేరుకుని ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. సకాలంలో చేసిన రక్తదానం వల్ల రోగి ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు వైద్యులు తెలిపారు.ఈ సందరరేగా అమేర్ ఖాన్ మాట్లాడుతూ, మానవత్వమే మా సొసైటీ లక్ష్యం. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఎప్పుడూ అండగా నిలబడటమే మా బాధ్యత అని పేర్కొన్నారు. జునేత్ మాట్లాడుతూ, ప్రాణం కాపాడే అవకాశం వచ్చినప్పుడు వెనుకాడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు.కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మానవతా విలువలను పెంపొందిస్తూ ప్రశంసలందుకుంటున్నారు. అత్యవసర సమయంలో ముందుకొచ్చి రక్తదానం చేసిన జునేత్, అమీర్ ఖాన్ ల సేవలను పట్టణ ప్రజలు అభినందించారు.

# ఎన్నికల కోడ్ ఉన్న యధేచ్చగా బెల్టు షాపుల నిర్వహణ

**-బహిరంగంగానే మద్యం తరలింపు.. ఏరులై పారుతున్న మద్యం**

**-కల్తీ మద్యం తయారీ కేంద్రల పై నిఘా కరువు**

**-నిద్ర మత్తులో ఆబ్కారీ అధికారులు**





**జమ్మికుంట, డిసెంబరు13( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్న హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వైన్స్ షాపుల నుండి గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్చగా మద్యం సరఫరా చేస్తూ గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న ఉన్నత అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయికారంగా వైన్స్ యాజమాన్యానికి, బెల్ట్ షాప్స్ నిర్వాకులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.. జమ్మికుంట, ఇల్లందకుంట,వీణవంక మండలలోని గ్రామాల్లో ముందు కిరాణం షాపు వెనుక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరల కంటే మద్యాన్ని రూ.30 నుండి రూ.50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నా ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు విరివిగా వ్యక్త మవుతున్నాయి.అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారని,కానీ,అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు..**పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం :**వైన్స్ షాప్స్ రాత్రి10కి మూస్తే బెల్ట్ షాపులకు గిరాకీ పెరుగుతుంది వైన్ షాపుల పక్కకే ఉన్న కిరాణం షాపుల్లో 24 గంటలు లిక్కర్ సప్లై చేస్తున్నారు.. ఎన్నికల కోడ్ పుణ్యమా అని గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించే వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా,కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందంటే ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్నా చర్యలు మాత్రం సున్నా అని అంటున్నారు.ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్న మాట.దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్ధం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతున్నారు.ఇదే అదునుగా భావించిన రాజకీయ నాయకులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..ఎన్నికలు సజావుగా జరగాలంటే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు..

**కల్తీ మద్యం తయారీ కేంద్రల పై నిఘా కరువు :** ఎన్నికల కోడ్ లో బెల్ట్ షాపులు నిర్వహించడమే నేరంగా పరిగణిస్తున్న క్రమంలో జమ్మికుంట, ఇల్లందకుంట మండలంలో బెల్ట్ షాపుల్లోనే యధేచ్చగా మద్యం సీసాల మూతలు తీసి కల్తీ మందు, స్పిరిట్ కలిపి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యం పై ప్రభావం పడే లిక్కర్ ని మందుబాబులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరేతిన్నట్లు నిద్ర వ్యవస్థలో మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్తీ మద్యం కేంద్రాలని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ లో రాజకీయ నాయకులు ఇచ్చే మందు పార్టీలపై నిఘా కరువు, బెల్ట్ షాప్స్ కి తరలించే లిక్కర్ పై దృష్టి లేదు. ఎన్నికల్లో ఎంత మందు పట్టుకున్నారో లెక్కలు చూపాలని మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మాడల్ కోడ్ పకడ్బందీగా నిర్వహించాలని కోరుతున్నారు.





# జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ అర్హత పరీక్షను పర్యవేక్షించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని జవహర్ నవోదయ విద్యాలయంలో2026--2027విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న అర్హత పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రాలను ఆయన స్వయంగాసందర్శించిపరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో తగిన వసతులు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.జవహర్ నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కె. రాము తెలిపారు.

# సం'గ్రామం'లో గెలిచిన యువ కెరటాలు

**- యువతరానికి స్ఫూర్తినిస్తున్న యంగ్ సర్పంచులు- గ్రామాభివృద్ధిలో ముందుంటాం: వార్డు సభ్యులు**

**కథలాపూర్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**
రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా యువత మలుచుకుంటున్నారు. గ్రామాలే దేశ అభివృద్ధి పట్టుకొమ్మలు..అన్నారు మహాత్మ గాంధీ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు స్వామి వివేకానంద. ఒకప్పుడు రాజకీయాలు అంటే అమ్మో అనే యువత క్రమంగా ఇప్పుడు రాజకీయలవైపు చూస్తోంది. మారుతున్న పరిస్థితులు, నిరుద్యోగం, గ్రామాల్లో సమస్యలు తదితర కారణాలతో రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్నారు. తమ తర్వాతి తరాలకు మెరుగైన గ్రామాన్ని ఇచ్చేందుకు సంకల్పంతో ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో పంచాయతీ వార్డు, సర్పంచ్ ఎన్నికల్లో మండలంలో యువత బరిలో దిగి విజయం సాధించి సం'గ్రామం'లో గెలిచిన యువ కెరటాలుగా యువతరానికి స్ఫూర్తినిస్తున్న యంగ్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా వారి మాటల్లో

**ప్రజావసరాలపై ప్రత్యేక దృష్టి:**
25ఏళ్ల వయసులో నాకు గ్రామ సర్పంచ్ గా అవకాశం వచ్చిం ది. భర్త పూర్తి సహకారం, మమ్మల్ని నమ్మి గెలిపించిన గ్రామ స్థులకు, యువతకు సేవకులుగా పనిచేసే అవకాశం దక్కింది. గ్రామంలో ప్రజావసరాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి, పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతా. గ్రామ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తా. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం.

**తాండ్రియాల గ్రామం.దుంపేటకు కొత్త రూపు తెస్తా**
**జంగ శివాని రంజిత్,యువ సర్పంచ్,**
గ్రామాల అభివ ృద్ధే.. దేశాభివ ృద్ధి అని గాంధీ చెప్పిన మాటలు నిజం చేసేలా దుంపేట గ్రామానికి కొత్త రూపు తీసుకువస్తా. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమర్థంగా వినియోగించడంతో పాటు మరిన్ని పనులు చేపట్టేలా ప్రణాళిక తయారు చేసుకుంటున్నా. పచ్చదనం, తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుదల దిశగా మొదటి అడుగులేస్తు అభివ ృద్ధి అంటే యువతతోనే.. అనేలా మారుస్తా.

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా బాధ్యతగా పని చేస్తాం :**
**మల్యాల రమేష్ గౌడ్ దుంపేట యువ సర్పంచ్**
ఉన్నత చదువు చదివిన గ్రామానికి సేవా చేయాలని, గ్రామాభివ ృద్ధే లక్ష్యంగా రెండోవ సారీ వార్డు మెంబర్ గా పోటీచేసి ఉప సర్పంచిగా గెలిచాను. గ్రామాన్ని మరింత అభివ ృద్ధి దిశగా మార్చేందుకు పాలకవర్గం బాధ్యతగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం.

**తాండ్రియాల. గ్రామానికి సేవచేసే అవకాశం ఇచ్చారు.**
**అల్లూరి జనార్దన్ రెడ్డి.ఉపసర్పంచ్,**
కలికోట గ్రామంలో ప్రస్తుతం గ్రామీణ వైద్యుడిగా సేవలు అందిస్తున్నా. అదే ఆదరణతో గ్రామానికి సేవా చేసే అవకాశం వచ్చింది. ఎన్నికల బరిలో నిలిచి పోటీ చేశా, గ్రామ సేవ చేసే బాధ్యత ప్రజలు ఇచ్చారు. ప్రజాసేవకు కట్టుబడి ఉంటా. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందేలా, గ్రామాభివ ృద్ధికి క ృషి చేస్తా.

**వార్డు అభివృద్ధికి తోడ్పడుతా:**
**కలికోట గ్రామ సర్పంచ్ రామొల్ల రమేష్**
'పల్లె అభివ ృద్ధే దేశాభివ ృద్ధి' అన్న ఎ.పి.జె. అబ్దుల్ కలాం మాటల స్ఫూర్తిగా... గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుని గా పోటీ చేసి గెలిచా. అవకాశం కల్పించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివ ృద్ధి చేస్తా.

**ఇప్పపెల్లి సమస్యలపై దృష్టి పెడతా:**
**ముంజ వెంకటేష్ సిరికొండ వార్డు సభ్యుడు**
గ్రామానికి సేవచేసే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేశా. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇప్పపెల్లి సమస్యలపై ద ృష్టి పెడతా. ప్రభుత్వం, ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లి గ్రామాన్ని అభివ ృద్ధి దిశగా మారుస్తా.

**కేంద్ర మంత్రితో నిధులు మంజూరు చేయిస్తా**
**సంభ నవీన్ కుమార్ ఇప్పపెల్లి గ్రామ యువ సర్పంచ్**
పోసానిపేట ఉప సర్పంచ్ గా అవకాశం ఇచ్చారు. ప్రతి అవకాశాన్ని గ్రామాభివ ృద్ధికి సద్వినియోగం చేసుకుంటూ గ్రామానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ద ృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తా. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా.

**పోసానిపేట.పారిశుద్ధ్య సమస్యను పరిష్కరిస్తా**
**గడ్డం రాజేందర్ రెడ్డిఉప సర్పంచ్**
గ్రామానికి సేవా చేయాలనే ఆశ ఉండే. వార్డు సభ్యురాలిగా అవకాశం దక్కింది. వార్డు ప్రజల మద్దతుతో వార్డు సభ్యురాలిగా గెలుపొందిన. వార్డులో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ద ృష్టి సారిస్తా.

**కొడిపెల్లి లాస్య. అవకాశం వచ్చింది సేవ చేస్తా**
**సిరికొండ వార్డు సభ్యురాలు**
మొదటి సారి ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యా. గ్రామంలో మెరుగైన పాలనపై పాలకవర్గం దృష్టి పెట్టి గ్రామం అభివ ృద్ధికి క ృషి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతాం.

**యువతతోనే గ్రామాల మార్పు**
**చెట్ పెల్లి ప్రసాద్ఉప సర్పంచ్, కథలాపూర్**
యువతతో గ్రామాల అభివృద్ధి మార్పు సాధ్యం అవుతుంది అనేది నిరూపిస్తాం. వార్డులో పారిశుద్ధ్యం, ఇంటింటికీ తాగునీరు అందించడం నా ముందున్న ప్రధాన లక్ష్యం

# పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్

## కి. వసంత్ కుమార్‌కు ఘన సన్మానం



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రోజున సీనియర్ కరాటే మాస్టర్ కి. వసంత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.కరాటే రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దిన క ృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ మాస్టర్ వసంత్ కుమార్ కరాటేకు అంకితభావంతో పనిచేస్తూ శిష్యులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక ద ృఢత్వాన్ని అలవర్చుడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలో పలువురు విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చారని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో భాగంగా మాస్టర్ వసంత్ కుమార్ కి శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గౌరవించిన పవన్ కరాటే అకాడమీ సభ్యులకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా కరాటే కళ అభివ ృద్ధికి తన వంతు క ృషి కొనసాగిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు అరుమూళ్ళ పవన్, కంబ్లె గంగాధర్,ఆకాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే రెండవ విడత పంచాయితీ పోరు

**ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం**

**16 గ్రామపంచాయతీలు, బీర్ పూర్ మండలంలో రెండవ విడతలో ఓటేయనున్న 17,738 మంది ఓటర్లు**

**పోలింగ్ స్టేషన్లో వద్ద బందోబస్తు ఏర్పాటు, ఎస్సై సబ్బని రాజు**

**ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**

**మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు... ఫలితలు ప్రకటన**

**మండలంలో మొత్తం 130 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు**

**వివరాలు వెల్లడించిన మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో భీమేష్.**




**బీర్ పూర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అద ృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు ఎన్నికల్లో పోటీ పెరిగింది. మండలంలో రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం జరగనున్నాయి. మండలంలో రెండవ దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ రెండవ దశలో 17,738 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల ఎన్నికల అధికారి తెలియజేశారు.**నేడే రెండవ విడత పంచాయితీ పోరు:** తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్త ృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బీర్ పూర్ మండలంలోని గోండు గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు మెంబర్లకు ఒకే నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా శుక్రవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఎంపీడీవో భీమేష్, బీర్ పూర్ మండల ఎస్సై సబ్బాని రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర?యంలో ఓటు శక్తిని గుర్తించాలని అన్నారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# వేములవాడ లో దొంగ నోట్ కలకలం

**వేములవాడ డిసెంబర్, 13: ప్రజాజ్యోతి,**
వేములవాడ పట్టణం లో ఈరోజు స్వయం సహాయక సంఘములు




చెల్లించిన రూపాయలు లో దొంగ నోట్ బయట పడింది మహిళా గ్రూపులకు ఇచ్చిన ఎళీళీణం లును నెల నెల కొంత మొత్తం అప్పు చెల్లిస్తారు వారు గ్రూప్లా వారీగా %=ా% లు డబ్బులువసులు చేసి బ్యాంకు నందు జమ చేస్తారు బ్యాంకు వారు అలా చెల్లించిన నోట్ల లో ఒక దొంగ నోటు ఉన్నట్టు అధికారులు గుర్తుంచి ఎవరు ఇచ్చారు ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలిపినారు గతంలో కూడా దొంగ నోట్ వచ్చినట్లు గుర్తు చేసుకొన్నారు ఇలాంటి వాటిని పునరావ ృతం కాకుండా ఉండే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుచున్నారు.

# రామగుండం కమీషనరేట్ పరిధిలో 163 బి.ఎన్. ఎస్.ఎస్ అమలు

**శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ కమీషనర్ ఉత్తర్వులు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 13:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులోకి తీసుకొచ్చినట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.డిసెంబర్ 14న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఫేజ్%--××% సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.పెద్దపల్లి జోన్ పరిధిలోని పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి, ధర్మారం మండలాలతో పాటు మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి, కన్నేపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి మండలాలలో సెక్షన్ 163 బి ఎం ఎస్ ఎస్ అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడరాదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 12 ఉదయం 5 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యి ఫలితాలు ప్రకటించే వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఉత్తర్వులను ఉల్లంఘించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.

# నేడు చిగురుమామిడి మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

**- మండలంలోని 17గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు**

**-ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అధికారుల పిలుపు**

**- 17గ్రామాల్లో 34370 ఓట్లు - వివరాలు వెల్లడించిన ఎంపీడీవో విజయ్ కుమార్**

**చిగురుమామిడి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఈనెల 14న ఆదివారం జరగనున్నాయి.రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో విజయ్ కుమార్,సూపరిడెంట్ కాజా మొయినుద్దీన్ లు చెప్పారు.ఎన్నికల అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు.మండలంలో మొత్తం 17గ్రామపంచాయతీలు ఉండగా 3జోన్లు,6రూట్లు,174బూత్ లున్నాయి.174మంది పిఓలు,35మంది పిఓ రిజర్వు,262ఓపీఓ లు,55మంది పిఓ లురిజర్వు,20మంది ఆర్వో లు,4గురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు.బూత్ లకు వెళ్లే పిఓ,ఓపీఓ,ఆర్ఓ లను నియమించగా వారిలో కొంతమంది హాజరు కానట్లు సమాచారం.దీంతో కొన్ని బూత్ లకు పీవో,ఓపీఓలు సరిపోకపోవడంతో ఎలక్షన్ అధికారులు తర్జనభర్జన పడ్డారు.ఎలక్షన్ డ్యూటీకి రాని ఉద్యోగుల విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అధికారులు తెలిపారు.ఎన్నికల సామాగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ బూతులకు చేరుకున్నారు.14న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది.మధ్యాహ్నం 2గంటల నుండి బ్యాలెట్ బాక్స్ లోని ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తారు.ఓటర్లు ప్రజలు ప్రశాంతంగా స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎన్నికల నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని పోలీసులు అధికారులు హెచ్చరిస్తున్నారు.ఓటర్లను,డబ్బుకు మద్యానికి పలు ప్రలోభాలకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజమని, ఎన్నికల అనంతరం గ్రామాల్లో ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని అధికారులు పోలీసులు స్పష్టం చేస్తున్నారు. మండలంలోని 17గ్రామాల్లో 75మంది సర్పంచులు పోటీ చేస్తున్నారని,13మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు.చిగురుమామిడి మండలంలో 34,370 మంది ఓటర్లు ఉన్నారని, పురుషులు 16,846మంది,మహిళలు 17,523మంది ఉన్నట్లు వివరించారు.మండలంలోని 17 గ్రామాల్లో 174పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 17గ్రామాల్లో 491మందిఉద్యోగులు పాల్గొంటున్నట్లు వివరించారు. మండలంలోని 17 గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చిగురుమామిడి ఎస్సై సాయి కృష? ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.




# రెండో దశ ఎన్నికలకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో నేడు జరిగే రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో తెలిపారు.చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలో సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందన్నారు. ఎన్నికల సందర్భంగా భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ ఎస్ 2023 లోని సెక్షన్ 163 అమలులో ఉన్నాయని ఎస్పీ స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చేయకూడదని అభ్యర్థులుపోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవనీ ఎస్పి అన్నారు.అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలు, అలాగే డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# హోరాహెత్తుతున్న ప్రచారం

**బుగ్గారం మండలంలో ఉత్కంఠభరిత ఎన్నికల సమరం**

**గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల విస్తృత ప్రయత్నాలు**



**బుగ్గారం, డిసెంబరు 13 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ఉద్ధృతంగా కొనసాగిస్తున్నారు. ఉదయం వెలుతురుతోనే మొదలయ్యే ప్రచారం రాత్రి వరకు కొనసాగుతుండటంతో గ్రామాలు రాజకీయ కోలాహలంతో మారుమోగుతున్నాయి.మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం, వీధి సభలు, మైక్ ప్రకటనలు, ద్విచక్ర వాహన ర్యాలీలతో ఎన్నికల వాతావరణం తారాస్థాయికి చేరింది. అభ్యర్థులు ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ గ్రామ అభివృద్ధి తమ చేతుల్లోనే సాధ్యమని హామీలు ఇస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పల్లె ప్రగతి పనులు, ఉపాధి హామీ పథకం అమలు వంటి అంశాలు ప్రచారంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి.**అనుభవం వర్సెస్ యువత:**ఈసారి ఎన్నికల్లో అనుభవజ్ఞులైన నాయకులతో పాటు యువత పెద్ద సంఖ్యలో బరిలోకి దిగారు. కొత్త ఆలోచనలు, పారదర్శక పాలన, డిజిటల్ సేవలు అంటూ యువ అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా, అనుభవం, ప్రభుత్వంతో సమన్వయం, పథకాల అమలు అంటూ సీనియర్లు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు వర్గాల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది.**పార్టీల మధ్య హోరాహోరీ:**రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి దిగడంతో ఎన్నికలు మరింత ఉత్కంఠగా మారాయి. పార్టీ గుర్తు బలంగా ఉన్న గ్రామాల్లో పార్టీ అభ్యర్థులపై ఆశలు ఉండగా, వ్యక్తిగత పరిచయాలు, సేవా కార్యక్రమాల ఆధారంగా స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. కొన్నిచోట్ల త్రిముఖ, మరికొన్నిచోట్ల చతుర్ముఖ పోటీ నెలకొంది.**మహిళలు, యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి:**మహిళలు, యువ ఓటర్లు ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండటంతో అభ్యర్థులు వారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలపై హామీలు గుప్పిస్తున్నారు. మహిళా అభ్యర్థులూ ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ గ్రామాల్లో సందడి చేస్తున్నారు.**సోషల్ మీడియాతో ప్రచారం:**సాంప్రదాయ ప్రచారానికి తోడు సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు, వీడియో సందేశాలు, డిజిటల్ పోస్టర్ల ద్వారా అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతోంది.**ఎవరి గెలుపు?**ప్రచారం మరో రెండు రోజుల్లో ముగుస్తుంది ఇ నేపథ్యంలో ఎవరు గెలుస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ప్రతి గ్రామంలోనూ పోటీ హోరాహోరీగా ఉండటంతో ఫలితం పోలింగ్ రోజునే తేలనుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి అభ్యర్థీ తనదే గెలుపని ధీమాతో ముందుకు సాగుతున్నాడు.బుగ్గారం మండలంలో ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది.